కథానిక

ప్రణయ పరిణామం

ఆరి ఒక పురాతనమైన బంగళా. గోదావరి నది ఒడ్డున వుంది. ఒకప్పుడు చాలా అందంగా వుండి ఉండాలి. ఈలీ టెయిర్ లో కూర్చుంటే, అప్పుడే ఉదయిస్తున్న సూర్యుడు వాకిలి లేత రంగులు గిలిగింతలు పెట్టసాగాయి. తోటలోని పూలన్నీ చక్కగా వికసించియున్నాయి. గులాబీల వాసన మత్తెక్కించేట్టున్నది. బంగళా నామరూపాలు లేకుండా పోయినా తోట మాత్రం చాలా జాగ్రత్తగా పెంచబడు చున్నట్లుంది. ఆ తోటలో ఒక ఆరాధనాలయం కూడా వున్నది. వైఖరిలో చిన్నదైనా చాలా అందంగాను, నవీనంగాను నిర్మింపబడి యుంది.

అర్ధరాత్రి అడవిలో జీవుచెడిపోయిన కారణంగా అనుకోకుండా ప్రక్కనే వుండిన పాత బంగళాలో ఆశ్రయం పొందవలసి వచ్చింది. అప్పుడు కొంత భయాందోళనలుకల్గినా తెల్లవారగానే బంగళా వాతావరణము తెచ్చిన గులాబీల సువాసనలతో హృదయాల్లో ఉల్లాసం కల్గింది. అక్కడకు గ్రామము రెండుమైళ్ళ దూరంలో వుంది. గ్రామంలో కూడా ఇరవై, ఇరవై ఐదు కంటె ఎక్కువ పాకలు లేవట్లున్నవి. పాలకొరకు వెళ్ళిన రామయ్య యింకా రాలేదు. రాజధానికాని వచ్చిన వార్తా పత్రిక తిరుగ వేయాలనుకుంటే కాఫీ పడందే కుదిరేట్టులేదు.

నెమ్మదిగాలేచి భవనములోని అందాలను చూద్దామని బయల్దేరాను. బంగళాకంటే మరీ చెడకుండా వున్నది హాలు. చాలా విశాలంగాను, పాలరాతి గోడలమీద రంగురంగుల చిత్రాలతో చూడడానికి బహుసొంపుగా వున్నది. ముఖద్వారం వెలుపల రెండు వైపులా పుష్పితలతలు కొట్టొచ్చినట్లుండినవి, ఆరుగుమీద ఒక జవాను విశ్రాము చూచే వారికి మనిషిలా కనిపించేట్టుండినది. హాలులో ద్వారమునకు సరిగా పైన రెండు వైపలవర్ణ చిత్రములుండినవి అందులో ఒకటి పురుషుని. ఇరవై అయిదుసంవత్సరాలకు మించని యువకుని చిత్రపటమది. ఆ పక్కనున్నదే ఎవరివైనా మిక్కిలిగా ఆకర్షించేది. ఆ చిత్రంలో....పదునాలుగేండ్ల జవ్వని ముఖవర్ణము చక్కగా నున్నది. ఆ రెండుకళ్లుఎంతో అందంగా వున్నా....చిత్రకారుడు కళ్ళను చిత్రించడంలో ఎంత నైపుణ్యం చూపడానికి ప్రయత్నించినప్పటికి ఏదో కొరత స్పష్టంగా కన్పిస్తున్నది. ఆ కళ్ళను యింకా....యింకా....చూడాలన్పించేట్టున్నది. ఆ చిత్రాన్ని చూస్తుంటే గంటలు, రోజులు నిమిషాల్లాగ గడిచిపోయేట్లున్నాయ్!

"కాఫీ పుచ్చుకోండి బాబూ!" అనే మాటలతో యీ లోకంలో పడ్డాను. వేడివేడిగా కాఫీ చప్పరిస్తూంటే ఆలోచనలు అర్థాంగి వైపు మరలాయి వెంటనే అవే ఆలోచనలు అర్థాంగిని గూర్చి ఆలోచించేందుకు నిరాకరించాయి. అందుకు కారణం అవే తెలుపుతాయి...."అడ్డం చెప్పే అర్థాంగికంటే 'అందని అర్థాంగి' మేలని 'అందిన అర్థాంగి' అడ్డం చెప్పేరని వాటికెలా తెలిశాయో!

"బాబూ!" అన్నాడు సుబ్బయ్య, సుబ్బయ్య ఆ బంగళాలో తోటమాలి. 'వాచ్‌మన్' కూడా అతనే ఎదురుగా చేతులు కట్టుకొని నిల్చున్న సుబ్బయ్య వైపు పాలోచనగా చూశాను. సుబ్బయ్యకు నా ఆలోచన అర్థం అయినట్లుంది. అనుమానిస్తున్నట్లుండినవి, సంవత్సరాలుగా ఆ బంగళాకు తోటమాలిగా, వాచ్‌మన్‌గా వున్నాడయ్యే అతని నిర్విసులో ఎందరో ఆ బంగళాకు వచ్చి వుంటారో! వాళ్ళ అవసరాలన్నీ చూచి వారికే మెప్పు పొందడం అతని కలవాటుగదా! అటువంటప్పుడు ఎవరు ఏ సమయంలో (ముఖ్యంగా ఆ చిత్రాలను చూస్తూ) ఏమాలోచిస్తుంటారో పని గట్టడం అంత సాధ్యమేమీకాదు.

"ఏం బాబూ! అలా ఆలోచిస్తూ వున్నారు," అన్నాడు సుబ్బయ్యనెమ్మదిగా.

ఏంలేదు, సుబ్బయ్య! ఆ యువతి ఎవరో చాలా అందంగా వున్నది. కాని కళ్ళలో మాత్రం ఏదో కొరత కన్పిడుతూంది. అందులోని రహస్యం ఏమిటో?" అన్నాను.

"అదొక యిచ్చితమైన యిషయం బాబూ" తమకు ఎప్పుడో అప్పుడు చెప్తాను అన్నాడు సుబ్బయ్య.

"ఇప్పుడే చెప్పు సుబ్బయ! నాకు చాలా కుతూహలంగా వున్నది," అంటూ గోడకు జారగిలపడ్డాను.

"అలాగే చెప్తాను బాబూ!"అంటూ సుబ్బయ్య మొదలు పెట్టాడు.

"ఇప్పటికి యిరవై అయిదు సంవత్సరాలనాటి మాట. ఇప్పుడు చెప్పలేకుంటే నాకళ్ళముందు సినిమాకన్పించినట్లే కన్పిస్తూంది. బాబూ! దక్షిణం వైపున కన్పిస్తున్నదే ఆ చిన్న గ్రామం. దాన్ని నాకాపణ గూడం. అంటారు. ఇప్పుడంటే వాలు పాకలు కూడా లేకుండా తోటలూ అప్పుడు ఎన్నోపాకలతో, చుట్టూ తోటలతో ఎంతో చూడముచ్చటగా, నిండైనకాణం. పచ్చతోరణంలా వుండేది బాబు.

ఆ గూడెంలోని ప్రచండ నాయకుని లాంటి వాడు కిటుకు కిటుకు భార్య చాలా సాగసుగత్తె పరికోరి యింకో గూడెంనుండి తెచ్చుకున్నాడు, కాని అదృష్ట పరిలేక రెండేళ్ళకు ఒక అందాల బిడ్డను ప్రసవించాక్కాని పరలోకానికెళ్ళింది ఆ పిల్లకు వాళ్ళ నేళ్ళు రాకముందే కిటుకుగాడు మళ్ళా పెళ్ళి చేసికున్నాడు, రెండో పెళ్ళాం పరమ దయామయి. దాని చిట్టలకు తమ్ముళ్ళ గూడెంద రహస్యంగా అందరూ మహాంకళి అనేవారు. బయటకంటే కిటుకు ప్రాణాలు తోడేస్తాడని భయం అసలు పెళ్ళిమీద ఎవ్వరికీ తెలియదు. తెలుసుకోవాలనే కుతూహలంకూడా లేదు. అది ఏ ముహూర్తాన కిటుకుగాడింట్లో కాలు పెట్టిందోగాని ఆనాటి నుండి ప్రాణం భయమైనాయి ఆ పిల్లకు. కడగండ్లు, పస్నందు సంవత్సరాలు రాకముందు చెయ్యలేని పనులను చేయించేది. పస్నందు సంవత్సరాలు దాటినవెంటనే యవ్వనంతళాలు పెట్టింది రత్నం. గూడెంలోని యువకులంతా కళ్ళతోనే ఆ పిల్ల అందాన్ని జుర్రుకొనేవారు పైన చెయ్యి పడితే కిటుకుగాడు ప్రాణాలతో వదలడని భయం.

అసలు రత్నం గూడెం కిటుకుకు పుట్టాలిసిన పిల్లగాదు. ఎక్కడో మహారాజుల యిండ్లలో పుట్టాల్సింది. బళ్ళంతా నిల్కుబట్టలతో, నగనాణాదులతో వెలిగి పోవల్సిన పిల్లకు గూడెంలో చిలిగి పోయిన బట్టలతో వుండాల్సిన కర్మ పట్టింది. కాని ఆ పిల్ల అందం మాత్రం చినిగి పోయిన బట్టలలో కూడా స్పష్టంగా వెలిగి పోతున్నది.

ఆ రోజుల్లో కూడా యీ తోట చాలా అందంగా వుండేది. రోజా పుష్పాలు విరబూస్తుండేవి. కాని తోట కంతా ఆ చిన్న ఆలయంవద్ద నుండే వెన్నెల్లో బూచే రోజా పువ్వు తోటకంతా అందాన్నిచ్చేది. ఆపువ్వు రోజా మయమవుతుండేది. నేనాళ్ళర్ పోయేవాడిని. ఒక రోజు దొంగను పట్టుకున్నాను. కాని ఆ అమ్మాయి సౌందర్యాన్ని చూచి ఆ పువ్వు బహుశా ఆ అమ్మాయి కొరకే అలాగా విరబూస్తున్నదేమో?

ఇస్కా వసంత్‌కుమార్

అనే అనుమానం కలిగి, ఆ పువ్వు ఆమే అర్హురాలని ఆనాటి నుండి రోజా ఆ పిల్లకే వదిలేశాడని

ఒక రోజు గూడెంలో ఏదో జాతర జరుగు నుండినట్లు కూడా జ్ఞాపకం. పట్నం నుండి ఒక ఇరవై ఐదేండ్ల యువకుడు స్వయంగా కారు తోలుకొని బంగళాకు వచ్చాడు. ఆయనతో ఎవరూ రాలేదు. ఆబ్బాయి చక్కగా వున్నాడు. నీలుగు లాల్చీవేశాడు. ప్రేమ వదలనా వేశాడూ. బి. ఏ. పరీక్షలు వ్రాసి, పల్లెటూరి సౌందర్యం అనుభవించడానికి వచ్చాడు. పేరు సూర్యం అని తర్వాత తెలిసింది. ఆ రాత్రినేనే వూళ్లోకివెళ్ళి పాలు మాత్రం తెచ్చాను.

తెల్లవారి నేను తోటలో నీళ్ళుపోద్దామని వెళ్ళాను ఒక చక్కటి సన్నివేశం నా కగుపించింది. రత్నం రోజాలాగే పుష్పాన్ని త్రుంచటానికి చెయిపెట్టగా ఆ చిన బాబూ అతి సున్నితంగా పట్టుకున్నాడు ఆని మృదు మధురమై, లేత అకులా గెన్న చేతిని తొలి చూపుతో ప్రేమించుకున్న కున్నట్లే ఆగుపించింది.

"నీ పేరేం పిల్లా" అన్నాడు చిన బాబు.

"రత్నం," అన్నది యెంతోసిగ్గుతో.

"ఈ పువ్వు నీ కొరకే విరబూస్తూన్నదికదూ," అన్నాడు.

రత్నం జవాబివ్వలేదు. పాపం చిన బాబు చిన్న బుచ్చుకున్నారేమోనని వించింది. నాకు, కానీ అదేమీ కన్పించలేదు. నిజానికి చిరు నవ్వుతో ఖుజాలు పట్టి, తన ప్రక్కనే అరుగుమీద కూర్చోపెట్టుకున్నాడు నేను అంతవరకు దూరంగా చెట్టు చాటునుండి చూడసాగాను, అంత తనే వెదవది దగ్గు వచ్చింది. పాపం! యిరువురూ పడిపోయారు. రత్నం తుర్రున పారిపోయింది. బాబు దిగాలుగా చూశాడు ఆ పిల్ల వెళ్ళుంటే.

ఆకలయిన ప్రతిరోజూ జరగడం మొదలు పెట్టింది. ఒక్కరోజు రత్నం రావడం ఆలస్యమైతే ఆ బాబు ఆందోళన పడిపోయేవారు. ఒక పర్యాయం మూడు రోజుల వరుసగా రత్నం రాలేదు. అబ్బాయిగారికి విచ్చి పట్టినట్లయింది. నన్ను పిలిచారు. అంత వరకు నాతో స్వయంగా యీవిషయం మాట్లాడలేదు. కాని అప్పుడు తప్పని సరయింది.

"సుబ్బయ్యా సుబ్బయ్యా! రత్నం రాలేదు మూడు రోజుల్నుండి?" అన్నాడు దిగులుగా ముఖం పెట్టి.

"రత్నం యిక రాదేమోనండి" పెద్ద మ్మాయి అయిపోయింది మొన్నటి నే," అన్నాను.

బాబుగారు తెరచినపోరును మూయడానికి కూడా మరచి పోయారు ఆ మాటలో ఉన్న కొంచెం ఆశకూడా సన్నగిల్లి నట్లయింది. అయినా కొంత ధైర్యం తెచ్చుకొని, "సుబ్బయ్యా, ఒక్కసారి రత్నాన్ని తీసికొని రావూ? అన్నాడు.

నాకు ఎంతో ఇదైంది. మరోవైపు భయం కూడా. ఏదో అనిష్టానికి యీ బాబుగారికి దుర్బుద్ధి పుట్టిందను కున్నారు. రత్నం తండ్రి ఉగ్రసేను నడయ్యే, నవతిపల్లి నుండాలి వుండనే వుంది. వాళ్ళకు నా రాయబారం తెలిస్తే ఇంకేమైనా వుందా! అయినా బాబు దీనావస్థచూచి తప్పదనిపించి ఊళ్లోకి బయల్దేరాను. ఆ రోజు శుక్రవారం-రత్నంయింటికి దగ్గరకు వెళ్లి తొంగి చూచాను. ఇంట్లో రత్నం తలంటు పోసికొని అద్దాలు కుట్టిన తెల్లని చీర కట్టింది నల్లటి రవిక తొడిగింది. గుండు మల్లెలు చెండు కట్టి తలలో తురుముకుంది చెంపకు చేరదేసి నేతాళ్ళు; సూదైన ముక్కు; లేత గులాబిలాంటి చెక్కిళ్లు; ఎత్తయిన వక్షోజాలు, సన్నటి నడుము; మనుపైన పాదాలు, ఇట్టే ఎవరికైనా ఆకర్షింపగల దేహచ్ఛాయ పసిమి బంగారు పూత వేసినట్లుంది బంగారుబొమ్మలా గుంది. నన్ను చూచి దొడ్డితోవ తలుపు తీసింది.

"బాబుగారు దిగాలుగా వున్నారు రత్నం." అన్నాను.

అవును తాతయ్యా! నేనుకూడా రావాలనే యాతన పడుతున్నాను. రాత్రింబవళ్లు పిన్ని ఒకేజాగ్రత్తగా వుంది ఏమైన యీ రోజు గూడెంలో కథ చెప్తారట. అందరూ వెళ్తారు. బాబు కోసమే యీ సాగసు. రాత్రి పొద్దుపోయి వస్తానని బాబుతో చెప్పు అన్నది. ఇంతలో ఆవైపు నడుగావడంతో నేను వచ్చేశాను బాబుగారికి మాట చెప్పానో లేదో బారు సంతోషముతో గంతులేశారు. త్వరత్వరగా భోజనం అయిందనుకొని తోటలో తేరారు.

ఆ రోజు పౌర్ణమి. బాలచంద్రుడు గర్వంగా తన లేతకిరణాలతో ప్రేయసీ ప్రియులను రెచ్చగొడుతున్నాడు. మలయమారుతం మందంగా వీస్తూంది. ఆ సందనవనంలో పుష్పపరిమళం కొన్ని వందలమైళ్ళదూరం వెదజల్లబడినట్లుంది. ఇంటర్‌యిలలుగానం చేస్తున్నవి. బాబుమనస్సు ఆనందోద్రేకాలతో తేలలాడుతూంది వికసించిన పుష్పమును చేరే తుమ్మెదలాగ-పొగడ చెట్టుకింద కూర్చొని నిమిషమొక యుగముగ గడుపుచున్నారు. ఏ కొంచెం అలికిడి అయినా లేచిచూస్తున్నాడు. మళ్లీ నిరాశతో కూలబడుతున్నాడు. చెట్లగుబురులో కట్టుకున్న పోణి తళుక్కుమంది. బాబు మనస్సు చివుక్కుమంది. బాబు మనస్సు కట్టలు త్రెంచుకుంది ఆనందంలో. అమాంతంగా రత్నాన్ని కౌగలించుకున్నాడు.

"అబ్బా! ఎన్నియుగాలు....అంటూ పాదివి పట్టుకున్నాడు రత్నాన్ని బాబు. కోయిలఅంట పాయిగా పాటపాడుతూ మరింత దగ్గరగా జరిగింది. ప్రేమికులు చల్లగాలికి గడ్డిమీద సోలిపోయారు. వారికి మాటలేరాలేదు. విశ్వమునకు దూరంగా స్వర్గసీమలలో తేలియాడే మధురస్వప్నములలో మేనులు మరచారు!

ఎప్పుడు వచ్చిందో మహాంకాళి. ఈ లోకాన్నేమరచి ఒకరిపై వొకరు పెనవేసుకున్న అంటలోని రత్నాన్ని బరబరలాగి, నీవుపై ఒక్క తన్ను తన్ని లాక్కెళ్ళసాగింది. అదిరిపడి లేచాడు బాబు. ఒక్క పరుగు దీశాడు బంగళాలోకి, "సుబ్బయ్యా సుబ్బయ్యా!" అంటూ-నేను త్రుళ్ళిపడి లేచాను.

"రత్నాన్ని లాక్కెళ్లుతూంది-కొడ్తూంది, "అన్నాడు ఒగరుస్తూ, వెంటనే మరల, "నీవెళ్లి చూచిరా సుబ్బయ్యా, నాకేదో భయంగావుంది." అన్నాడు.

అప్పట్లో నేనేమి చెప్పినా వినిపించుకోరని వెళ్లాను గూడెంలోకి. గయ్యాళి మహాంకాళి అంటే గూడెమే వాడలి పోయింది. నేను వాళ్ళ యింటి ఛాయలకు వెళ్ళను. లోనుండి మాటలు వినిపించాయి, అస్పష్టంగా విన్పించినా-విషయం అర్థమైంది, విమానంలా పరుగెత్తు కొచ్చాను బంగళా వైపుకు.

"బాబూ! మీరు వెంటనే బయలు దేరాలి, ప్రమాదం ముంచు కొస్తూంది. అంతా సద్దుకున్న తర్వాత వస్తుంది కదలండి" అంటూ నేనే సామాన్లు కారులో పెట్టాను.

"సుబ్బయా, నా రత్నం....." అంటూ వాపోయాడు బాబు

"బాబు ముందు మీరు తప్పించుకోండి, రత్నం విషయం నేను చూచుకుంటాను," అన్నాను.

గూడెంనుండి అప్పుడే కత్తులు, కర్రలతో బయల్దేరారు కొందరు రౌడీలు, కిటుకుగాడు లేనట్లున్నాడు, ఉంటే దూసుకొని వచ్చే సేవాడు ఉణాలతో. బాబుగారినికూడా అప్పుడే అయిపోయి వుండేది. వాళ్ల నుచూచి బాబు కారును మరో మార్గంలో త్రిప్పి వేగంగా వెళ్లాడు "నేను తొందరగా నాన్నతో చెప్పి వస్తాను. రత్నం జాగ్రత్త, సుబ్బయ్యా అంటూ పాపిష్టివాణ్ణి నన్ను నమ్మాడు బాబు."

"ఆఁ!ఆఁ! తర్వాత ఏం జరిగింది సుబ్బయ్యా? అన్నాను వుండబట్టలేక

"ఏం జరగుచుంది. బాబు' ఆ మహాంకాళి, దానిత్ముడు కలిసి మూడే నాటికే రాత్రికి రాత్రి రత్నాని చంపేసారు బాబూ! పాపాత్ములు అంటూ వాపోయాడు సుబ్బయ్యా.

"ఎంత దారుణం!" అన్నాను ఆ వేధతో

మళ్లా తేరకొని, "తెల్లవారు జామున నాకా వార్త తెలిసింది. వగ్గెత్తుకుంటూ వెళ్లాను కాలువవద్దకు. రత్నం శరీరం కాలువవద్దకు. నీటిలో తేలియాడుతోంది. సరోవరంలోని ఒక పద్మం తేలాడుతున్నట్లే వుందిగాని, మృతళశరీరంలా లేదు. నేనే బయటకు తీసి ఎవరికంటికి కన్పించకుండా బంగళాకు తెచ్చి, వెంటనే బాబుగారి ఊరికి బయల్దేరాను. బాబు వెళ్లేటప్పుడు అడ్రసుకాగితం యిచ్చివున్నారు. తెల్లవారింది. ఏడు గంటలవుతుంది. అప్పటికి బాబు నిద్ర లేవలేదు. వాళ్ళమ్మగారు లేపారు.

లేస్తూనే నన్ను అాచి.

"ఓహోహో!సుబ్బయ్యా, వచ్చావా! అబ్బ! ఎటువంటికలవచ్చిందనుకున్నావ్ అబ్బో! భయమేసింది సుబ్బయ్యా! నేను, రత్నం బోటులో సరోవరంలో విహారు పోతున్నామట. సగందూరం వెళ్లేసరికి ఒక చేపను మా బంగారు నావను త్రిప్పికొట్టిందట! రత్నాన్ని వెదికేటప్పటికి-చనిపోయినట్లు,ఛా! ఛా! వెధవకలలే సుబ్బయ్యా." అన్నాడు అదేదో జరుగని విషయంలా.

ఇకనేనేలా చెప్పగలను బాబుకు, నా ఆవేదన అంతా యింకా గాదు.

"బాబు! మీరు వెంటనే బంగళాకు దయచేయాలి," అన్నాను ఎంతో కష్టంతో.

"పరే" అంటూ వెంటనే కాఫీ కూడా త్రాగకుండా నన్ను కార్లో కూర్చోబెట్టుకొని వాయువేగంతో బంగళాకు వచ్చాడు.రత్నాన్ని కలుసుకోవాలనే ఆతృత కాలోలు, కాని ఆ శరీరాన్ని కలుసుకుంటానని కలలో కూడా అనుకొని వుండడు. గుండె నిబ్బరం చేసికొని రత్నం వుండే గది చూపాను. బాబు అవస్థను నేను చెప్పలేదు. మతి వెంటనే తప్పింది. బాబుగురోజులు నిద్రాహారాలు మానేశాడు. తలిదండ్రులు పదే పదే గెస్తుకొని వచ్చారు. ఎన్నో వైద్యాలు చేయించారు. ఫలితం లేకపోయింది. ఎప్పుడూ "రత్నం. రత్నం" అంటూ పలవరిస్తుంటాడు. నెమ్మదినెమ్మదిగా భోజనం చేయడం మొదలైన మామూలు అలవాట్లు మాత్రం అలవడ్డాయి. ప్రతి ఆదివారం సాయంత్రం రెండుగంటలనుండి అర్ధరాత్రిదాక రత్నంసమాధివద్ద కూర్చుని వాపోతూంటాడు పెళ్లి పేటాకులు లేనేలేవు. రేపే ఆదివారం. మీరుచూచి వెళ్ళండి బాబూ," అంటూ ముగించాడు సుబ్బయ్యా.

నాకు చూడాలనిపించింది. ఇంకొక్క రోజేకదాయని ప్రయాణం వాయిదా వేశాను. ఆదివారం బాబు వచ్చాడు, వయస్సులో యువకుడైనా చూపుకు వృద్ధునిలా కనిపించాడు. ఒకబుమిలా వున్నాడంటే ఆశ్చర్య కలుగదేమో! 'విధిబలియం' అనుకొని ఆ రాత్రి ప్రయాణం అయ్యాను.

కథానిక

వింత పరివర్తన

హరిమోహన్‌కి కావలసినంత డబ్బుంది అంత డబ్బున్నవాడు, డబ్బుచేస్తే, సేవా శుశ్రూషలు, వీలువైన చికిత్సా పొందగలడు గదా, చూస్తూచూస్తూ ప్రాణాలు పోగొట్టుకుంటాడా? తన కున్న డబ్బుతో ఎంత వైద్యాన్నీ కొనగలడో, అంతా కొన్నాడు హరిమోహన్.

ఇద్దరు పెద్ద డాక్టర్లు-నాల్గింబవళ్ళు అతనికి వైద్యం చేస్తున్నారు. అలాగే ఇద్దరు నర్సులనుకూడా నియమించేవాడే. కానీ-భార్య సుగుణకి స్థంలేదు అమే స్వయంగా భర్తకు సేవ చేయ సాగింది. ఆమె చేసే పరిచర్యలయందంతమాత్రం లోటులేదని డాక్టర్లిద్దరూ అప్పుకున్నారు. జీవితంమీద పనిచేసే నర్సులుకూడా అలా చెయ్యగలరా. అనేది అనుమానించ దగ్గ విషయమే.

కాని, హరిమోహన్ కి వచ్చిన రోగం మాత్రం సామాన్యమైంది కాదు. ఉయ! దోటి వెంట నత్తురుకూడా పడుతోంది రోజూ జ్వరం. కఫం పరీక్షిస్తే, రోగాణువులు కనిపించాయి అది క్షయరోగమే నని నడానికి, ఇసుమంతకూడా సందేహం మక్కర్లేదు డబ్బుకి లోటులేదు గాబట్టి మంచి వైద్యమే జరుగుతోంది. కాని నుంచి ఫలితం మాత్రం కానరానడం లేదు. ఎప్పటి కప్పుడు "ఈయన జీవిత నాటకం ఇక ఇంతటితో ముగుస్తోంది" అనిపించేది

హరిమోహన్ నా చిన్నినాటి స్నేహితుడు. చిన్నప్పుడు, క్లాసులో ప్రక్క ప్రక్కనే కూర్చొని చదువుకున్నప్పట్నించీ. చేటివరకూ మా స్నేహం క్రమక్రమంగా వృద్ధి పొందుతూ వచ్చింది. భాగ్యశాలికీ పరమ దరిద్రుడికీ. స్నేహం కలవడం అసంభవమే కాని నా విషయంలోమాత్రం అదెలా సంభవమైందో నాకే తెలియదు.

రోజూ ఎప్పుడో ఒకప్పుడు వెళ్ళి హరిమోహన్ యోగక్షేమాలు విచారించి వచ్చేవాడిని. అప్పుడూ, అర్థాంగీ మినహాయిస్తే, హరిమోహన్‌కి నా అనే వాళ్ళెవరూలేరు. బెల్లపుగడ్డ ఉన్నప్పుడు, దానిచుట్టూ చేరే చీమలుకూడా చాల ఉంటాయి. సహజంగా అలాగే, ఒకప్పుడు ఈ బెల్లపుగడ్డ చుట్టూకూడా చాలా చీమలు చేరేవి. కాని, హరిమోహన్‌కి క్షయవ్యాధి వచ్చింది అని తెలియగానే చీమలన్నీ ఎక్కడికక్కడ చెల్లా చెదురై పోయాయి. బహుశా ఇంతో బెల్లపుగడ్డను వెదక్కుంటున్నారేమో! ఇక మిగిలింది, నేనొక్కణ్ణే స్నేహితుడి భార్యగా, సుగుణతో నాకున్న స్నేహంకూడా క్రమక్రమంగా పెరగడం ప్రారంభించింది. కాని ఈ స్నేహం ఇలా పెరగకుండా ఉంటే బాగుండేదేమోనని ఇప్పుడనిపిస్తోంది

మా చంచలీద కూర్చుని దగ్గుతున్నాడు హరిమోహన్ గుండెలు పరిలిపోయే దగ్గు!

దగ్గు కాస్త సమ్మగించిన తర్వాత అన్నాడు- "మందులు కానీ, కానీ, కోరంతా చెడిపోయింది ఎన్ని చేసినా ఇది తగ్గడంలేదు ఎందునేత నంటావ్?"

"తగ్గుతుంది, తగ్గుతుంది- గాభరా పడితే ఎటా?"అన్నాను "అట్లా ఖంగారు పడే మనిషివికాదు నేను-కాని ఈ దగ్గు ఊపిరాడనీయకుండా ఉంది"

రెండు మాటలు మాట్లాడాడో లేదో, మళ్ళీ దగ్గడం ప్రారంభించాడు. కాసేపు ఎవరూ మాటాడలేదు.

మళ్ళీ అతన్నే అన్నాడు.

"కఫం పరీక్ష చేసినా, ఏమీ నిర్ధారణ కాలేదు విన్నావా? నాకు ముందే తెలుసు,ఏ ముందసలు?ఇదోరకం ఇన్‌ఫ్లుయెంజా అంతే"

పాలగ్లాసుతో సుగుణ వచ్చింది

దగ్గు తగ్గగానే "మళ్ళీ ఏంతెచ్చావ్? అన్నాడు హరిమోహన్. భార్యనుద్దేశించి విసుగ్గా.

"పాలు"

"ఇప్పుడు పాలెందుకు?"

"డాక్టర్లిచ్చమన్నారు"

"అబ్బ!! మీరంతా విసిగిస్తారు" మళ్ళీ దగ్గు తెర వచ్చింది.

"ఇంతకుముందే మందు తాగాను. దాని తర్వాత టానిక్. ఆపైన పళ్ళరసం. మళ్ళీ ఇప్పుడు పాలా?"

"మంచి ఆహారం తీసుకుంటే త్వరగా తగ్గిపోతుందన్నారు. డాక్టర్లు. కొద్దిగానే తెచ్చాను తీసుకోండి, పాలగ్లాసు ఎదుట ఉంచింది. సుగుణ.

రెండు గుక్కలు, త్రాగి. "ఇక తాగలేను, నీకో నమస్కారం. నా పొట్టలో ఖాళీలేదు" అన్నాడు హరిమోహన్.

"కాదు, కాదు. మరికొంతం తీసుకోండి-మీరైనా చెప్పండి" వాతో అంటూ సుగుణ నేనూ కల్పించుకోవలసి వచ్చింది నా బలవంతంమీద మరో రెండు గుక్కలు త్రాగాడు. గ్లాసు తీసుకునివెళ్ళిపోయింది సుగుణ నేనూ లేదాను సుగుణతో ఒక మాటచెప్పాలి. "కెంపరేచర్ ఎక్కువగా ఉందనీ హరిమోహన్‌కి తెలియనివ్వకండి" అని వాతో చెప్పారు. డాక్టర్లు

"తొమ్మిదైంది. ఇంక నేను వెళ్లాను. మళ్ళీ రేపు వస్తానులే" అని హరిమోహన్‌తో చెప్పి, ప్రక్క గదిలోకి వెళ్ళాను, అక్కడ చూచిన దృశ్యం నన్ను స్తంభింప జేసింది. సుగుణ హరిమోహన్ త్రాగి విడిచిన పాలు త్రాగుతోంది!

"ఏమిటి, మీరు చేస్తున్నపని?" అదుర్దాగా అడిగాను, పట్టుబడిపోయినందుకు సుగుణ కొంచెం సిగ్గుపడింది, తెల్లమోహం వేసి, "ఏముంది, ఏం లేదు" అంది.

వెంటనే తేరుకుని, శాంతస్వరంతో అంది, "ఎలాగూ చూచిన తర్వాత ఇంకా దాయడమెందుకు లెండి? కాని, ఎవరితోనూ చెప్పకుగదా?".

"చెప్పనులెండి. కాని మీరీ పాలు తాగితగడ మేమిటి"?

"భర్త ఎంగిలి త్రాగితే తప్పా?" చిరునవ్వుతో ప్రశ్నించింది సుగుణ.

క్షయవ్యాధి ఒకరినుండి ఒకరికి ఎలా సంక్రమిస్తుందో. వాకు తెలిసిందంతా ఏకబిగిని చెప్పేశాను. అంతావిని. మెరిసే తన కళ్ళతో నా వైపు చూస్తూ "అంతా తెలిసింది, కాని నా కొక్క సంగతి చెప్పగలరా, మీరు? నా చేతి బ్రతకనప్పుడు, నే నుండి మాత్రం ఏం ప్రయోజనం? పిల్లా పెల్లా ఉంటే ఆ విషయం వేరు." అంది సుగుణ. తిరిగి ఆమెకు మరి కొంత సేపు సదుపదేశం చేశాను. తల వంచుకుని, చిరునవ్వుతో అంతా వింది. ఏమీ మారు మాట్లాడ లేదు.

హరిమోహన్ జబ్బు రోజురోజుకీ పెరగడం ప్రారంభించింది. వచ్చిన జబ్బు క్షయలని, అతనికి తెలియకుండా దాచడం, ఇక అసాధ్యమైపోయింది. ఈ సంగతి తెలియగానే, రోగి చేజారిపోయాడు. వైద్యం చేసే డాక్టర్లకి. ఖంగారు పుట్టింది. మరో ఇద్దరు డాక్టర్లు వచ్చారు, నలుగురూ కలిసి, ఎక్స్-రే తీయడం అవసరమని తీర్మానించారు.

వ్యాధి ఒక ఊపిరితిత్తిని ఆక్రమించినట్లూ, రెండవది బాగానే ఉన్నట్లూ తేలింది, ఎక్స్-రే పరీక్షలో. కానీ-రోగి యందు చేరే పరీక్షలో. కానీ-రోగి యందు ఆపరేషన్ చేయించుకుంటే తప్పకుండా నయమౌతుందని హామీ ఇచ్చారు, డాక్టర్లు.

హరిమోహన్‌కి కావలసినంత డబ్బుంది. వెంటనే ధర్మపూర్ కాని టోరియానికి వెళ్ళిపోయాడు. సుగుణ కూడా భర్త వెంట వెళ్ళింది.

* * *

తర్వాత చాలారోజులవరకు, హరిమోహన్ కబుర్లేమీ తెలియలేదు. నాకు అంటూ పాపిష్టివాణ్ణి నన్ను నమ్మాడు బాబు."

"ఆఁ!ఆఁ! తర్వాత ఏం జరిగింది సుబ్బయ్యా? అన్నాను వుండబట్టలేక

"ఏం జరగుచుంది. బాబు' ఆ మహాంకాళి, దానిత్ముడు కలిసి మూడే నాటికే రాత్రికి రాత్రి రత్నాని చంపేసారు బాబూ! పాపాత్ములు అంటూ వాపోయాడు సుబ్బయ్యా.

"ఎంత దారుణం!" అన్నాను ఆ వేధతో

మళ్లా తేరకొని, "తెల్లవారు జామున నాకా వార్త తెలిసింది. వగ్గెత్తుకుంటూ వెళ్లాను కాలువవద్దకు. రత్నం శరీరం కాలువవద్దకు. నీటిలో తేలియాడుతోంది. సరోవరంలోని ఒక పద్మం తేలాడుతున్నట్లే వుందిగాని, మృతళశరీరంలా లేదు. నేనే బయటకు తీసి ఎవరికంటికి కన్పించకుండా బంగళాకు తెచ్చి, వెంటనే బాబుగారి ఊరికి బయల్దేరాను. బాబు వెళ్లేటప్పుడు అడ్రసుకాగితం యిచ్చివున్నారు. తెల్లవారింది. ఏడు గంటలవుతుంది. అప్పటికి బాబు నిద్ర లేవలేదు. వాళ్ళమ్మగారు లేపారు.

లేస్తూనే నన్ను అాచి.

"ఓహోహో!సుబ్బయ్యా, వచ్చావా! అబ్బ! ఎటువంటికలవచ్చిందనుకున్నావ్ అబ్బో! భయమేసింది సుబ్బయ్యా! నేను, రత్నం బోటులో సరోవరంలో విహారు పోతున్నామట. సగందూరం వెళ్లేసరికి ఒక చేపను మా బంగారు నావను త్రిప్పికొట్టిందట! రత్నాన్ని వెదికేటప్పటికి-చనిపోయినట్లు,ఛా! ఛా! వెధవకలలే సుబ్బయ్యా." అన్నాడు అదేదో జరుగని విషయంలా.

ఇకనేనేలా చెప్పగలను బాబుకు, నా ఆవేదన అంతా యింకా గాదు.

"బాబు! మీరు వెంటనే బంగళాకు దయచేయాలి," అన్నాను ఎంతో కష్టంతో.

"పరే" అంటూ వెంటనే కాఫీ కూడా త్రాగకుండా నన్ను కార్లో కూర్చోబెట్టుకొని వాయువేగంతో బంగళాకు వచ్చాడు.రత్నాన్ని కలుసుకోవాలనే ఆతృత కాలోలు, కాని ఆ శరీరాన్ని కలుసుకుంటానని కలలో కూడా అనుకొని వుండడు. గుండె నిబ్బరం చేసికొని రత్నం వుండే గది చూపాను. బాబు అవస్థను నేను చెప్పలేదు. మతి వెంటనే తప్పింది. బాబుగురోజులు నిద్రాహారాలు మానేశాడు. తలిదండ్రులు పదే పదే గెస్తుకొని వచ్చారు. ఎన్నో వైద్యాలు చేయించారు. ఫలితం లేకపోయింది. ఎప్పుడూ "రత్నం. రత్నం" అంటూ పలవరిస్తుంటాడు. నెమ్మదినెమ్మదిగా భోజనం చేయడం మొదలైన మామూలు అలవాట్లు మాత్రం అలవడ్డాయి. ప్రతి ఆదివారం సాయంత్రం రెండుగంటలనుండి అర్ధరాత్రిదాక రత్నంసమాధివద్ద కూర్చుని వాపోతూంటాడు పెళ్లి పేటాకులు లేనేలేవు. రేపే ఆదివారం. మీరుచూచి వెళ్ళండి బాబూ," అంటూ ముగించాడు సుబ్బయ్యా.

నాకు చూడాలనిపించింది. ఇంకొక్క రోజేకదాయని ప్రయాణం వాయిదా వేశాను. ఆదివారం బాబు వచ్చాడు, వయస్సులో యువకుడైనా చ